





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

# గుంటూరు పల్నాడు

మంగళవారం 22 జులై 2025 - పేజీలు 8


## అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, ఎలాంటి సందర్భంలో కూడా బియండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకుండ చూడాలని విధులలో నిర్లక్ష్యంగా ఉండేవారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి, ప్రజల నుండి 368 పిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి


మిగతా 2లో




# మద్యం 'జగన్' మోహనుడు

- దిల్లీ మద్యం కేసును తలదన్నేలా ఏపీ కుంభకోణం
- మద్యపాన నిషేధం అంటూనే భారీ లిక్కర్ స్కాంకు తెరతీసిన జగన్
- అక్రమ మద్యంతో పేదల రక్తమాంసాలను కొల్లగొట్టారు
- జగన్ పై ధ్వజమెత్తిన మన్నవ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** దశలవారీ మద్య నిషేధం అని చెప్పి, కమీషన్ల కక్కుర్తి కోసం కల్తీ మద్యాన్ని ఏరులై పారించి... 30 వేల మందికి పైగా ప్రాణాలు తీసిన నీచుడు జగన్‌రెడ్డి అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణంతో జగన్‌రెడ్డి పాపాల చిట్టా బట్టబయలైందని, జగన్ అండ్ కో సరఫరా చేసిన కల్తీ మద్యం తాగి లక్షల మంది కిడ్నీలు, లివర్లు పాడై ఆసుపత్రి పాలయ్యారని, పుట్టలోని పాములు ఒక్కొక్కటిగా బయటపడినట్లు- మద్యం కుంభకోణంలో పాత్రధారులూ సూత్రధారుల ముసుగులిప్పుడు వరసగా తొలుగుతున్నాయని మోహనకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జరిగిన లిక్కర్ స్కామ్ దేశ చరిత్రలోనే అతిపెద్ద కుంభకోణమన్నారు. ఢిల్లీ స్కామ్ కన్నా ఇది పదిరెట్లు పెద్దదని, అయిదేళ్లపాటు వాగులు, వంకలు, గుట్టలు ఇలా అన్నీ దోచుకున్న వారి పాపాలన్ని నేడు పండుతున్నాయని అన్నారు. 2019లో నాటి సీఎం జగన్ మద్యం నిషేదం చేసిన తరువాతే ఎన్నికలకు వెళతానని చెప్పిన పెద్ద మనిషి అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారించారన్నారు. చీఫ్ లిక్కర్ తాగి సుమారు 30వేల మంది అభాగ్యులు మృతి చెందారన్నారు. లక్షలాది మంది కిడ్నీలు, లివర్లు చెడిపోయి తీవ్ర అనారోగ్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన సొమ్మును దోచేసారని, అక్రమ మద్యంతో పేదల రక్తమాంసాలను కొల్లగొట్టేశారని, మందుబాబుల జేబులకు చిల్లు పెట్టి లక్షలాది కోట్లు జేబులు నింపుకుని, మందుబాబుల ఒల్లు గుల్లచేశారంటూ దుమ్మెత్తిపోశారు. ఆలీబాబా దొంగల ముఠాలో ఒక్కొక్కరూ అరెస్టు అవుతున్నారని, పాత్రధారులు, సూత్రధారులు కటకటాలపాలు కాకతప్పదన్నారు. ఈ కుంభకోణంలో బిగ్ బాస్ కూడా త్వరలో అరెస్టు కాకతప్పదన్నారు. కేస్


మిగతా 3లో




# తొమ్మిదో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఇతర కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె సోమవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరింది. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, రాజధాని సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ లు మాట్లాడుతూ న్యాయమైన కోరికల కోసం చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేశారు. ఎనిమిది రోజులు అవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. వెంటనే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలగజేసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఎం శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కే గోపి, కేదార్నాథ్, ప్రకాష్, సాంబశివరావు, రమణయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఈ నెల 23, 24, 25 తేదీలలో గుంటూరులో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మంగళగిరి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు టి శ్రీనివాసరావు, షేక్ జానీ భాష తెలిపారు. ఈ మేరకు సోమవారం మంగళగిరి న్యూ ఇండియా హొటల్ సెంటర్లో మహాసభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కొరకు సంఘం అనేక ఉద్యమాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను విస్తరించాలని కోరారు. మూడు రోజులు పాటు జరిగే మహాసభల్లో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి మాబుఖాన్, ఎస్.కె రెహమాన్, నంద్రు శివ, ఎం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ఉపకారగారంలో ఇషిత్ క్యాంపెయిన్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ (దిశా) వారు లెప్ర సొసైటీ వారి సహకారంతో సత్తెనపల్లి ఉప కారాగారం లో ఉన్న ఖైదీలకు ఇషిత్ (ఐ ఎస్ హెచ్ టి హెచ్ ) క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కారాగారంలో ఉన్న ముద్దాయిలకు హెచ్.ఐ.వి ,టిబి, హెపటైటిస్, సిఫిలిస్ పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జైలుసూపరింటెండెంట్ టి.వెంకటరత్నం, జైల్ హెడ్ వార్డ్ ఎన్.విశ్వేశ్వరరావు, జైలు ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ జయప్రద, సత్తెనపల్లి ఐసీటీసీ కౌన్సిలర్ రఘునాథ్ ,ల్యాబ్ టెక్నీషియన్ సుబాని పాల్గొన్నారు.

# బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ అవార్డ్ అందుకున్న పచ్చిపులుసు సూర్యనారయణ



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మిక రచయిత, సాహితీప్రియ పచ్చిపులుసు సూర్యనారాయణకు విజయవాడ అంబేద్కర్ స్మృతి వనం ఆవరణలో డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవరణలో ఆదివారం మల్లె తీగ సాహిత్య సేవా సంస్థ,బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ వారు సంయుక్తం గా నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈ తరం కవుల కవితా వాగ్దానం కవి సమ్మేళనం లో పాల్గొని పర్యావరణం అంశం మీద "ఇట్లు...ప్రణామములతో మీ ఊరి వృక్షము" కవితను సమర్పించి సభకు విచ్చేసిన కవుల హృదయాలు స్పృశించి తన చక్కని కవిత ద్వారా సమాజానికి చక్కటి సందేశాన్ని అందించినారు. ఈ కవి సమ్మేళన సభకు సుప్రసిద్ధ రచయిత,కవి డా. ప్రభాకర్,సుప్రసిద్ధ కవులు శ్రీ సాగర్ శ్రీరామ కవచం,లోసారి సుధాకర్,సీనియర్ జర్నలిస్ట్ డా.ఘంటా విజయకుమార్ ఆత్మీయ అతిదులుగా హాజరయ్యారు. ఈ సభకు ముఖ్య అతిధిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ హాజరయ్యారు. దాదాపు 60 మందికి పైగా పాల్గొన్న ఈ కవి సమ్మేళనం లో సాహితీప్రియ పచ్చిపులుసు సూర్యనారాయణకు శాలువతో సత్కరించి బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ ధ్రువపత్రము,జ్ఞాపికను బహుకరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కవి సమ్మేళనం లో పాల్గొనడం,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ నుండి బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ అవార్డ్ ను అందుకోవడం చాల సంతోషం కలిగించినదని సూర్యనారాయణ తెలిపారు.

# ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసు అధికారులు

**– గ్రీవెన్స్‌లో జిల్లా ఎస్పీకి అర్జీ అందజేత**



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** తెనాలికి మారీసు పేటకు చెందిన ముక్కామల స్వాతి నా బంధువులైన చుక్కపల్లి సోమశేఖర్, అతని కుటుంబ సభ్యులు నా ఇంట్లో ఉంటూ నన్ను నమ్మించి నా మొబైల్ కి వచ్చే ఓటీపీల ద్వారా నా భర్త మరణించిన ఇన్సూరెన్స్ డబ్బులు నా అకౌంట్ లోకి ఉండటం గమనించి ఏజెంట్ ద్వారా రూ. 13,73,500 నెట్ బ్యాంకు ద్వారా నా బంధువైన చుక్కపల్లి శ్రీ సాయి, అతని తల్లిదండ్రులు సోమశేఖర్, చంద్రకళ, అక్క శ్రీ ప్రియ అందరూ కలిసి 2014 ఆగష్టు నెలలో నా అమౌంట్ ను వారి ఖాతాలోకి ఓటీపీ ద్యారా జమ చేసుకున్నట్లు ఫిర్యాది ముక్కామల స్వాతి తెలిపారు. తెనాలి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా సరిగ్గా పట్టించుకోలేదని తెలిపారు. అనంతరం గత సంవత్సరం సెప్టెంబర్ 2న జిల్లా ఎస్పీ ఆఫీసులో జరిగిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు ఇవ్వగా తెనాలి డిఎస్పి కి రిఫర్ చేయగా మరలా త్రీ టౌన్ సిఐకి ఇచ్చారని తెలిపారు. 11 నెలల గడిచినా కూడా ఎటువంటి పురోగతి లేదని ఒక సామాన్య మహిళకు న్యాయం జరిగనప్పుడు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో పోలీసుల మీద నమ్మకం లేకుండా పోతుందన్నారు. ముద్దాయిలకు సపోర్ట్ చేస్తూ ఫిర్యాదుని చులకంగా చూస్తున్నారని, నన్ను హేళన చేసి మాట్లాడిన పోలీస్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పోలీసుల మీద నమ్మకం కలిగేలా చేయగలరని, నాయందు దయవుంచి నా డబ్బులు ఇప్పించి నాకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది.

## అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

**– టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన పి 4 ( ప్రభుత్వ, ప్రయివేటు, ప్రజల భాగస్వామ్యం) లక్ష్యం మేరకు గ్రామాల్లో బాగా వెనుక బడిన వారి గుర్తించి వారి అభ్యున్నతికి అభివృద్ధి చెందిన వారి ద్వారా సహకారం అందించి లబ్ది చేకూరే పనులు చేపట్టడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు.

సోమవారం తాడేపల్లి 12 వ సచివాలయంలో 15,16, వార్డులకు సంబంధించి పి 4 సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరరావు యాదవ్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో అందరూ పాలుపంచుకోవాలని, మెజారిటి అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలపడం జరుగుతుందన్నారు. అట్టడుగు కుటుంబాల వివరాలు తీసుకొని ఉన్నతంగా స్థిరపడిన వారి సహకారంతో వారి ఉన్నతికి చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటులో సహకరించి భూములు ఇచ్చిన రైతుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్ పి4 సర్వేపై ప్రజలలో అవగాహన కల్పించి ఎక్కువ మంది సర్వేలో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘము జిల్లా ఉపాధ్యక్షులు కళ్ళం బాపిరెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, 15వార్డు టీడీపీ అధ్యక్షులు తాడిబోయిన గోపి,యం. సంజీవరెడ్డి, సాయి చంద్, నాగూల్ వలి, తాడిబోయిన కృష్ణ,సింకా శ్రీను,సుబ్బారావు పాల్గొన్నారు.





# గంగమ్మ తల్లికి ఆషాడం సారె

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు గంగమ్మ తల్లి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తాడికొండలోని బత్తుల వారి గంగమ్మ తల్లి దేవరకు ఆషాడ సారె సమర్పించడానికి మహిళా భక్తులు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. గ్రామంలో మహిళలు అమ్మవారి పసుపు, కుంకుమలు, పండ్లు, సారెతో పాటు గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు అమ్మవారికి సమర్పించిన ఆవు దూడతో ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామ కూడలిలలో అమ్మవారి సారే ఊరేగింపుకు మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో బిందెలతో నీరు వార పోశారు. ఊరేగింపు గ్రామంలోని రుద్రు వారి గంగమ్మ దేవర ఆలయం వరకు ప్రదర్శన నిర్వహించి, అమ్మవారిని దర్శించుకొని, అనంతరం తాడికొండ బత్తుల వారి గంగమ్మ తల్లి దేవర ఆలయంకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు బత్తుల నారాయణ, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసరావు, హరి బాబు, చక్రవర్తి, భాస్కర్, నాగేశ్వరరావు, బిక్షారావు, వెంకటేశ్వరరావు, యాదవ సంఘం నాయకులు రుద్రు శ్రీనివాసరావు, తోట శ్రీనివాస్ బాబు, దేశబోయిన వెంకటరావు, కొల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ప్రమాణస్వీకారంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి





**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గంలోని నూజెండ్ల గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన ఛైర్పర్సన్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్పర్సన్ మరియు డైరెక్టర్లతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జివి మాట్లాడుతూ, పీఏసీఎస్లు రైతులకు అందించే సేవలను మెరుగుపరచడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు, అధికారులు, రైతులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# "శీనయ్య" చేతిలో చిలకలూరిపేట రేషన్ మాఫియా..!?

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో రేషన్ మాఫియా ఆగడాలు అడ్డు అదుపు లేకుండా సాగిపోతున్నాయి. రేషన్ మాఫియా వ్యక్తులపై పిడి యాక్ట్ పెడతామని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం హెచ్చరించినా చిలకలూరిపేటలో మాత్రం బలాదూర్ అంటున్నారు. రేషన్ మాఫియా నిర్వహించే వ్యక్తుల వివరాలు పోలీసులకు తెలిసినా పట్టించుకోవటం లేదు. మాజీ మంత్రి చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. నియోజకవర్గంలో రేషన్ మాఫియా అల్లకల్లోలం సృష్టిస్తోంది. దీంతో ఈ మాఫియా లీడర్లు చేస్తున్న దందావల్ల అటు కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకి అవినీతి మరకలు అంటుకుంటున్నాయి. ఇక ఇప్పటికే చిలకలూరిపేటలో పెద్ద ఎత్తున బియ్యం మాఫియా నడుస్తోందని మాజీ మంత్రి విడదల రజిని ఘాటుగా కూటమి ప్రభుత్వంపై విమర్శల గుప్పిస్తోంది. బియ్యం మాఫియా మాత్రం మేం ఈ వ్యాపారం చేసేది చేసేదే .. ఎవరేం చేస్తారో చూస్తాం. అని బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారు... వైసిపి హయాంలో కన్నా కూటమి హయాంలోనే చిలకలూరిపేటలో బియ్యం మాఫియా అడ్డుగోలుగా గండా సాగిస్తోంది. శీనయ్య చేతిలో చిలకలూరిపేట మాఫియా నడుస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం చెప్పినా, డిప్యూటీ సీఎం చెప్పినా. నేను మారను అంటూ శీనయ్య బహిరంగంగానే చెబుతున్నారు....

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో రేషన్ మాఫియా డాన్ "శ్రీను" చెలరేగిపోతున్నాడు.. ప్రతి నెల రేషన్ పంపిణీ ని ప్రారంభించిన వెంటనే శీనయ్య రేషన్ దందాకు తెర లేపుతున్నాడు. నెలలో 15వ తేదీ వరకు చాలావరకు బియ్యాన్ని రాత్రికి రాత్రే, తెల్లవారుజామున చిలకలూరిపేట నుండి చుట్టు పక్కల ప్రాంతాలకు అవసరమైతే పక్క రాష్ట్రాలకు పేదల బియ్యాన్ని తరలించేస్తున్నాడు. భారీగా సరుకును అనేక వాహనాల ద్వారా తన మిల్లుకి తరలించి బస్తాలు మార్చి వేస్తున్నాడు. వాటిని మామూలు బియ్యం మాదిరిగా మిల్లులో పాలిష్ చేసి మార్కెట్ కు తరలిస్తున్నట్లు తెలిసింది. తనకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అండ ఉందని బహిరంగంగా చెబుతూ మరింతగా రెచ్చిపోతున్నాడు. పేదల కడుపు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇస్తున్న పిడిఎస్ బియ్యం "శీను" లాంటి పెద్దల ఆకలి తీరుస్తోందనేది వాస్తవం.. ఒకప్పుడు చాప కింద నీరులా ప్రారంభించిన రేషన్ దందా నేడు జిల్లాలు కొన్ని రాష్ట్రాలు సైతం విస్తరించేలా చేసి నెలకు రూ.కోట్ల కు పడగెత్తేలా చేసిందని సమాచారం.. ప్రభుత్వం పెట్టే చిన్న కేసుల నుండి ఎమ్మెల్యే చూసుకుంటాడని తోటి వ్యక్తులకు "శీనయ్య" చెబుతున్నట్లు తెలిసింది.. సాక్షాత్తు

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పినా, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించినా ఆఖరికి రేషన్ డాన్ లపై సిఎం రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ఆదేశించినా అక్రమ రేషన్ ని మాత్రం మానేది లేదని "శ్రీను" స్థానికులకు చెప్పడం గమనార్హం.. ఒక పక్క పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్ మాఫియాను కూకటి వేళ్లతో పెకిలించి వేస్తామని చేస్తున్న హెచ్చరికలను బేఖాతరు చేస్తూ రేషన్ మాఫియాను యదేచ్ఛగా "శీను" నడిపిస్తున్నాడు. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట నియోజకవర్గంలో శీను అనే బియ్యం డాన్ అనేక వాహనాల ద్వారా పదుల సంఖ్య లో సిబ్బందితో కార్డుదారులతో వేలిముద్రలు వేయించుకుని బియ్యానికి బదులు నగదును అందజేస్తున్నట్లు తెలిసింది. పేదల దగ్గర కిలో రూ.10కు రేషన్ బియ్యం కొంటున్నాడు శీను. ఈ రేషన్ రింగ్ మాస్టర్ పై సంబంధిత శాఖల అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం..

# ఔట్‌సోర్సింగ్ నాన్- పబ్లిక్ హెల్త్ వర్కర్ల వేతన పెంపు

## పల్నాడు జిల్లాలో 4,000 మంది కార్మికులకు లబ్ది

**పల్నాడు జిల్లా (ప్రతినిధి, (నేటి దినపత్రిక సూర్య)** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ నాన్-పబ్లిక్ హెల్త్ (నాన్-పీహెచ్) వర్కర్ల వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ వేతన పెంపు పల్నాడు జిల్లాలోని మున్సిపాలిటీలలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఆర్థిక ఊరటను కల్పించనుంది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఆదేశాల ప్రకారం, కేటగిరి-1, కేటగిరి-2, కేటగిరి-3 వర్కర్లకు వేతనాలు వరుసగా రూ.21,500 నుంచి రూ.24,500, రూ.18,500 నుంచి రూ.21,500, రూ.15,000 నుంచి రూ.18,500కు పెంచబడ్డాయి. ఈ నిర్ణయం పల్నాడు జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఆర్థిక చేయూత నిచ్చింది.

పల్నాడు జిల్లాలో మొత్తం ఎనిమిది మున్సిపాలిటీలు ఉన్నాయి: చిలకలూరిపేట, నరసరావుపేట, పిడుగురాళ్ళ, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి, గురజాల, దాచేపల్లి. ఈ మున్సిపాలిటీలలో ఔట్‌సోర్సింగ్ నాన్-పీహెచ్ వర్కర్లు పట్టణ స్వచ్ఛత, డ్రైనేజీ నిర్వహణ, రోడ్ల పరిరక్షణ వంటి కీలక విధులను నిర్వహిస్తారు. కేటగిరి-1లో రూ.21,500 నుంచి రూ.24,500 (14శాతం పెంపు)కేటగిరి-2లో రూ.18,500 నుంచి రూ.21,500 (16శాతం పెంపు)కేటగిరి-3లో రూ.15,000 నుంచి రూ.18,500 (23శాతం పెంపు)ఈ వేతన పెంపు ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ (అపకాస్) ద్వారా నియమించబడిన ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వర్తిస్తుంది. ఈ ఆదేశాలు 2025 జూలై 1 నుంచి అమలులోకి రానున్నాయి.

**పల్నాడు జిల్లాలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది గణాంకాలు**

పల్నాడు జిల్లాలోని మున్సిపాలిటీలలో సుమారు 4,000 మంది ఔట్‌సోర్సింగ్ నాన్-




పీహెచ్ వర్కర్లు పనిచేస్తున్నట్లు అంచనా ఉంది. ఈ సంఖ్యలో స్వచ్ఛత కార్మికులు, డ్రైనేజీ సిబ్బంది, రోడ్ నిర్వహణ సిబ్బంది, ఇతర సహాయక ఉద్యోగులు ఉన్నారు. ఈ వేతన పెంపు ద్వారా పల్నాడు జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సంవత్సరానికి సుమారు రూ.10-12 కోట్ల అదనంగా లభిస్తుంది, ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం ఇస్తుంది.

**స్థానిక స్పందన** జిల్లాలోని మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. "ఈ వేతన పెంపు మా ఆర్థిక ఒత్తిడిని తగ్గించి, కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు," అని నరసరావుపేట మున్సిపాలిటీలోని ఒక ఔట్‌సోర్సింగ్ కార్మికుడు తెలిపారు. ఈ వేతన పెంపు నిర్ణయం పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట, పిడుగురాళ్ళ, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి, గురజాల, దాచేపల్లి మున్సిపాలిటీలలో పనిచేసే సుమారు 4,000 మంది ఔట్‌సోర్సింగ్ నాన్-పీహెచ్ వర్కర్లకు లబ్ది చేకూర్చనుంది.

# మద్యం 'జగన్' మోహనుడు

**మొదటిపేజీ తరువాయి**

మద్యానికి రూ.250లు తీసుకుని 3200 కోట్లు దోచుకున్నారని దుమ్మెత్తిపోశారు. ఎన్ఐపిఎల్ డిస్టర్లీ నుంచి తయారైన మద్యాన్ని డిపోలకు వెళ్లకుండా డైరెక్టుగా షాపులకు పంపి సొమ్ము చేసుకున్నారన్నారు. మేన్షన్ హౌస్ కంపెనీ నుంచి రూ. 240 కోట్లు దండుకున్నారన్నారు. మద్యం వ్యాపారంలో నాటి పాలకులు సొంత మనుషులను పెట్టుకుని మందుబాబులను దోచేసుకున్నారన్నారు. మద్యం కంపెనీల నుంచి ముడుపులు వసూలు చేసిన కీలక సూత్రధారి కసిరెడ్డి రాజశేఖరరెడ్డి డొల్ల కంపెనీలను ఏర్పాటు చేసి హవాలా మార్గం ద్వారా సైఫ్ అహ్మద్, చాణక్య తదితరులు అవినాష్ రెడ్డి తదితరులు వేలాది కోట్లు విదేశాలకు పంపి అక్రమ మార్గాల్లో వ్యాపార కార్యకలాపాలు సాగించి కోట్లు సంపాదించేశారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇంత పెద్ద దోపిడీ జరగలేదంటే ఎంతో ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఆనాడు ఏ తప్పు చేయకపోయినా, ఏ ఆధారాలు లేకపోయినా టిడిపి అధినేత చంద్రబాబును 53 రోజులపాటు జైలు పెట్టిన దుర్మార్గులన్నారు. మద్యం కొనుగోలు సొమ్ము ఆన్లైన్లో తీసుకోకుండా లిక్విడ్ క్యాష్ రూపంతో తీసుకున్నారని, సదరు సొమ్ము తాడేపల్లి పాలెస్లో 312 రూమ్ము తరలించేవారని, అక్కడ కోట్లాది రూపాయలు పోగయ్యాక ఆ సొమ్మును బయటకు తరలించి బుక్కుసాలు నింపుకున్నారని ధ్వజమెత్తారు. ఈ రకంగా ఎన్నో విధాలు మద్యం బాబులు, ప్రియుల నుంచి ఆర్జించిన సొమ్మును ఇష్టారీతిన వ్యవహరించారని, తమకు ఎదురేదని, తమను ఎవరూ ఏమీ చేయలేరని, ప్రతిపక్షం లేకుండా చేశామని, కుప్పంలోనూ మేమే గెలుస్తామని ప్రగల్భాలు పలికిన నాయకులకు 2024లో ప్రజలు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యే తీర్పు ఇచ్చారన్నారు. లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారుడు మద్యం మోహనుడు జగన్ ను కూడా అరెస్టు చేయాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి**

అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టరు ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటిషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో గడువు ముగిసే పిటిషన్లు బియండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళకుండా ముందుగా పరిష్కరించాలన్నారు. వట్టి చెరుకూరు మండల సర్వేయర్, డి.ఎల్.డి.ఓ తెనాలిలకు వచ్చిన అర్జీలు బియండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్ళాయని వాటిపై వివరణ కోరుతూ సంబంధిత మండల అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ సరిగా వుంటే అర్జీలు బియండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్ళవని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ నిర్వహణకు సంబంధించి అర్జీదారుని పిర్యాదును సరిగా ఎండార్స్ చేయడం లేదని, సంబంధిత శాఖలో సరైన అధికారికి పంపడం లేదని పై అధికారులు తనిఖీలు నిర్వహించకుండా క్రింది స్థాయి అధికారుల స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, గ్రీవెన్స్ రెడ్రసల్ అధికారులే సమస్యను పరిష్కరించాలన్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తులే మళ్ళీ మళ్ళీ వస్తున్నాయని అలా రాకుండా అర్జీదారుని సమస్యను పూర్తిగా పరిష్కరించి తిరిగి అదే సమస్యపై అర్జీ దాఖలు కాకుండా చూడాలన్నారు. ప్రజలలో సంతృప్తి స్థాయి శాతం తగ్గుతుందని, ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి నిర్ణీత సమయంలో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. జేడీ సిఇఓజ్యోతిబాసు, హౌసింగ్ పి.డి ప్రసాద్, డి.ఆర్.డి.ఏ. పి.డి. విజయలక్ష్మి, సి.పి.ఓ. శేషశ్రీ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డి.ఎఫ్.ఓ హిమ శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, డి.ఏం.అండ్. హెచ్.ఓ., డా. విజయలక్ష్మి, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి.పవన్ కుమార్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ స్కూల్స్ ప్రిన్సిపాల్ ఆనందబాబు, డి.ఇ.ఓ రేణుకా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సహకారంతో 22వ తేదీ అనగా మంగళవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఉదయం 09.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు బ్రాడీపేట 3వ లైన్ మాస్టర్ మైండ్స్ క్యాంపస్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించబోతున్నామని, ఈ జాబ్ మేళాకు సుమారు 24 కంపెనీలు రాబోతున్నాయని, ఈ జాబ్ మేళాకు నెక్స్ జెన్, అపెక్స్, టాటా, ఆదిత్య బిర్లా, మెడ్ ప్లస్, జాయ్ అలూకాస్, వరుణ్ గ్రూప్, మాస్టర్ మైండ్స్, క్లైవాంట్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీలు రాబోతున్నాయని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజ కవర్గంలో ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు.

## తాళాలు పగల కొట్టి బంగారం,వెండి ఆభరణాలు దోచుకెళ్లారు...



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** యడ్లపాడు మండల పరిధిలోని మైదవోలు గ్రామానికి చెందిన బండారు వరలక్ష్మి 13.07.2025 తేదీన తన కుమారుల వద్దకు వెళ్ళేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు.వెళ్లే సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లారు.అనంతరం 19.07.2025 తేదీన,పక్కింటి వారు ఇంటి డోర్లు తెరచి ఉన్నట్లు సమాచారం అందించగా,ఆమె వెంటనే హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చి పరిశీలించగా,ఇంటి తలుపులు పగలగొట్టి కనిపించి,బీరువా పగలగొట్టి అందులో ఉన్న 4 గ్రాముల బంగారు ఆభరణాలు,40 గ్రాముల వెండి ఆభరణాలు మరియు 30 వేల నగదు దొంగిలించబడి ఉన్నట్లు గుర్తించారు.ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎస్సై శివరామకృష్ణ యడ్లపాడు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినది అని ప్రాథమిక ఆధారం సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## దస్తావేజులు పోయినవి

**దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో నివసిస్తున్న జంగా వీర రాఘవులు తండ్రి జంగా వెంకట కోటయ్య. మేము వ్యవసాయం పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాళ్లము. ఇటీవల కాలంలో మేము ఒకరోజు జిరాక్స్ నిమిత్తము ఒరిజినల్ డాక్యుమెంట్ తీసుకొని గామాలపాడు గ్రామం నుండి దాచేపల్లి కి ఆటో ఎక్కి వెళుతుండగా దాచేపల్లిలో సెంటర్లో దిగి ఒరిజినల్ డాక్యుమెంట్ కవర్ చూసుకోగా మార్గమధ్యలో ఎక్కడో మిస్ అయింది. డాక్యుమెంట్ నెంబర్ 3202 / 2006, తేది 28.12.2006. పొలం ఎకరాలు 2.42 సెంట్లు , సర్వేనెంబర్ 196/A3, 197/A/1A, 198/A, లో కలదు. 1, 16, 500 / - రూపాయల విలువ కలదు . కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల స్థానిక దాచేపల్లి పోలీస్ స్టేషన్లో కాని, జంగా వీర రాఘవులు తండ్రి వెంకట కోటయ్య లకు అప్పజెప్పవలసిందిగా మనవి చేసుకుంటున్నాము...**

**ఇట్లు... సంప్రదించవలసిన వివరాలు**

**జంగా వీరరాఘవులు, గామాలపాడు (గ్రామం). దాచేపల్లి (మండలం), పల్నాడు (జిల్లా). సెల్ నెంబర్లు. 9346658008, 9440455012**

# గ్రీవెన్స్‌లో ఐదు ఫిర్యాదులు




**తెనాలి, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో ఐదు పిర్యాదులు అందినట్లు మున్సిపల్ కమీషనర్ లక్ష్మీపతి రావు తెలిపారు. ఇందులో రెవెన్యూ విభాగముకు సంబంధించి రెండు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఒకటి, పారిశుధ్య విభాగానికి సంబంధించి రెండు పిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పుర ప్రజలు తమ సమస్యలను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌లో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో పారిశుధ్య కార్మికుల మానవహారం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తాడేపల్లిలో ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుధ్య కార్మికులు సోమవారం సమ్మెను కొనసాగించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి గేటు సెంటర్లో మున్సిపల్, ఇంజనీరింగ్ కార్మికులు మానవహారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచి పారిశుధ్య కార్మికులకు సమ్మె కాలపు ఒప్పందాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు ఐక్య పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండయ్య. శ్రీనివాసరావు,డేవిడ్,కామాక్షి, యంగమ్మ, సంతోషం,సతీషు, మేరీ, రాంబాబు, శశికళ,సువార్త, కంచర్ల అనుష, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్‌ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం

**– జిల్లా కలెక్టరు పి. అరుణ్ బాబు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు పి అరుణ్ బాబు స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 249 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ–ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం అంశంపై జరిగే సెమినార్ కరపత్రం ఆవిష్కరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** కెవిపిఎస్, డీఎస్ఎంఎం జిల్లా ఆరవ మహాసభలు సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.. సామాజిక న్యాయం అంశంపై మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్లో గల ముజఫర్ అహమ్మద్ భవనంలో ఆగస్టు మూడో తేదీన జరిగే సెమినార్ కరపత్రాన్ని సోమవారం మంగళగిరి కేవీపీఎస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవిపిఎస్ మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్ మాట్లాడుతూ కెవిపిఎస్ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన పోరాట లక్ష్యాలతో 1998లో ఏర్పడిందని అన్నారు. అప్పటినుండి దళితులు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుంది అని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో పలు దళిత వ్యతిరేక ఘటనలు బయటపడ్డాయని అన్నారు. ఇవన్నీ సమాజంలో ఇంకా కుల వివక్ష ఉన్నదని, దాని రూపాలు మారుతూ ఉన్నాయన్నడానికి నిదర్శనమని అన్నారు. కాగా సెమినార్లో డి. ఎస్. ఎం ఎం జాతీయ కార్యదర్శి వి శ్రీనివాసరావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి, సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, రిటైర్డ్ ఐఏఎస్ శ్యామల ఆనందకుమార్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. సందర్భంగా జరిగే సెమినార్లో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కెవిపిఎస్



నాయకులు జె నవీన్ ప్రకాష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు వివి జవహర్లాల్, జెవి రాఘవులు, బి ఆదియ, కాటమరాజు, ఎం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మర క్రాంతి కుమార్



▸ క్రాంతి కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న కేశన శంకర్రావు

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుమ్మర క్రాంతి కుమార్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు అందజేశారు. ఆదివారం గుంటూరు చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్రావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సంఘం చేసిన పోరాటం వలనే జన గణనతో పాటు కుల గణన కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏ కూటమికి మద్దతు తెలిపామని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీసీ జెండా ఎగిరేలా సంఘం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కుల గణన పూర్తయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని పేర్కొన్నారు. బీసీల ప్రయోజనాలు సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీసీల స్థితిగతులను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. రాజకీయ వర్క్ షాప్ లు నిర్వహించి అత్యుత్తమ నాయకులగా బీసీలను తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి పార్లమెంట్లో మూడు సీట్లు బీసీలకు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు. అలాగే బీసీ రక్షణ చట్టం పగడ్బందీగా అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. స్థానిక సంస్థల్లో ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీలకు కేటాయించిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దిశగా రాబోయే రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి కన్నా మాస్టారు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వరరావు,రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ కోల అశోక్,రాష్ట్ర కోఆర్డినేటర్ బ్రహ్మానంద శర్మ,రాష్ట్ర నాయకులు బండారు సోమరాజు,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు,జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్,బీసీ సాంస్కృతిక కళా మండలి రాష్ట్ర కన్వీనర్ ముప్పాన వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, వివిధ కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్ మాపై కావాలనే కేసులు పెడుతున్నారు : మాజీ మంత్రి అంబటి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** చంద్రబాబు లోకేష్ కావాలనే పనికట్టుకుని మాపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు నోటీసులు ఇచ్చారని విచారణకు హాజరయ్యామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి పర్యటనలో ఆయన వెంట మేము వెళ్తాము. జగన్మోహన్ రెడ్డి వెంట వచ్చినందుకే మా మీద కేసులు పెట్టి, మమ్మల్ని వేధిస్తున్నారు. కావాలని మా మీద కక్ష కట్టి కేసులు పెట్టి పోలీస్టేషన్ కు తిప్పి, కోర్టుకు తిప్పి మమల్ని ఇబ్బంది పెట్టాలని కూటమి ప్రభుత్వ చూస్తుంది. రాష్ట్రంలో అందరి వైసీపీ నాయకులు పై కేసులు పెట్టాలని చూస్తుంది. పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి మీద కూడా కేసు పెట్టి అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇక్కడ ఎమ్మెల్యే కాంట్రాక్టర్కు రాసిచ్చాడు. ఆయన సత్తెనపల్లిలో వివాదంలో ఉన్న స్థలాలన్నీ ఆక్రమించుకుంటాడు. ఫ్లాట్లు వేస్తాడు అమ్ముకుంటాడు. నాలుగు బార్లలో మూడింటిలో ఓనర్ డిఎన్ఆర్ పెట్టినవాళ్లే ఉన్నారు. లిక్కర్ స్కాం ఎవరు చేస్తున్నారు? చంద్రబాబు డిఎన్ఆర్, లోకేష్, మంత్రులాంతా చేస్తున్నారు. దేనికైనా రెడీగా ఉన్నాము. పోలీసు వ్యవస్థ ఉంది, మాజీ మంత్రుల మీద మాజీ ఎమ్మెల్యేల మీద కేసులు పెట్టడానికా, రౌడీలు సంఘవిద్రోహసక్తుల మీద పెట్టండి. ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లో వచ్చిన మా మీద కేసులు పెట్టి మమ్మల్ని అణచాలని చూస్తున్న చంద్రబాబు లోకేష్ కి బుద్ధి చెబుతాము. ఇది పోలీస్ మిలటరీ పరిపాలనలా ఉందన్నారు. మాజీ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ మా నాయకుడు ఓదార్పు యాత్ర పర్యటన చేస్తే ఆ పర్యటనకు మేము జన సమీకరణ చేశామని మాకు నోటీసులు ఇచ్చి విచారణకు హాజర అవ్వాలని సత్తెనపల్లి టౌన్ స్టేషన్ నుంచి రూరల్ స్టేషన్ నుంచి నోటీసులు ఇచ్చారు. ఆ విచారణకు ఇక్కడకు రావడం జరిగింది. జన సమీకరణ చేశారా అని పోలీసులు నన్ను అడగటం జరిగింది. నేను ఏటువంటి జన సమీకరణ చేయలేదని చెప్పడం జరిగింది. మా నాయకుడు పాటు కారులోనే తాడేపల్లి నుంచి రెంటపాళ్ల వరకు ప్రయాణం చేయడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి అంటేనే జనం, జనం గుండెల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. ప్రజలను ప్రత్యేకంగా పిలవాల్సిన అవసరం లేదన్నారు. ఫలానా చోటకి వస్తున్నాడని తెలిస్తే వారే స్వచ్ఛందంగా వారే వస్తారు. జగన్మోహన్ రెడ్డి రెంటపాళ్ల వచ్చేటప్పుడు అనేక ఆంక్షలు పెట్టారు. చంద్రబాబుకి ఏం భయం పట్టుకుందో తెలియదు కానీ పోలీసులు పూర్తిస్థాయిలో పెట్టి ఆందోళన పరిస్థితులు తెచ్చారు. అన్నిదారులను కట్టదిట్టం చేశారు. 900 మంది పోలీసులను దించారు. అయినా కూడా పొలాల్లో నుండి స్వచ్ఛందంగా అభిమానులు వచ్చారు. పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన దాన్ని ఆపలేకపోయారు. సూపర్ సిక్స్ అని మాయమాటలు చెప్పి ఆ మాటలు మీద నిలబడటం లేదు. జగన్ పాలనలో చాలా సంతోషంగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు మీద ఉన్న అసంతృప్తిని తెలియజేసే ప్రయత్నంలో ప్రజలు ఉన్నారు. సంవత్సర కాలంలోనే కూటమి ప్రజలపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. జగన్మోహన్ రెడ్డి వస్తే





నాయకులు మీద కేసులు పెడుతున్నారు. అంటే ఆయనకు సహకరిస్తే కేసులు పెడతామని హెచ్చరింపుచేస్తున్నారు. జగన్ చుట్టూ ఉన్న మనుషుల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోంది. అభివృద్ధిలో జగన్ ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తుంది. ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని ఆటంకాలు ఏర్పడిన జగనన్న ప్రభుత్వం ప్రజల కోసం పోరాడుతుంది. మేము ఎప్పుడూ జగన్ కు అండగా ఉంటాము. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, మాజీ మిర్చి యార్డ్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజ నారాయణ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఏపీఎంఎస్ఆర్ యూ నివాస స్థలానికై
# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చొరవ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రిప్రసెంటేటివ్స్ యూనియన్ (ఏపీ ఎం ఎస్ ఆర్ యు) సభ్యులకు నివాస స్థలాలు కేటాయించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ని కోరారు. అందుకోసమై శనివారం యూనియన్ నాయకులు మరియు సభ్యులతో కలిసి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే ఈ మేరకు వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందచేశారు. ఏపీఎంఎస్ఆర్ యు సభ్యుల నుండి వచ్చిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే అరవింద్ బాబు వెంటనే చొరవ చూపారు. యూనియన్ సభ్యుల నివాస స్థలాలకై త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మెడికల్ సేల్స్ రిప్రసెంటేటివ్స్ సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమం కోసం అవసరమైన సౌకర్యాలను కల్పించడం మా బాధ్యత. ఈ నివాస స్థలాలు వారికి ఎంతో ఉపయోగపడతాయి" అని అన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఈ ప్రతిపాదనను పరిశీలిస్తామని, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. గతంలో ఆయన స్థానికంగా ఆరోగ్య శిబిరాలు, శానిటేషన్, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన సంగతి అందరికి తెలిసిందే చివరిగా ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి నడిపించిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు కి మరియు వినతిపత్రాన్ని స్వీకరించి ఏపీఎంఎస్ఆర్ యూ నివాస స్థలానికై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అరుణ్ బాబు సభ్యులందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం.

## వేమగిరికి అన్ని వసతులతో
# పాటు ఇళ్ల పట్టాలివ్వాలి : పలువురు గ్రామ ప్రజలు




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం , గుత్తికొండ గ్రామపంచాయతీ శివారు వేమగిరి గ్రామానికి అన్ని మౌలిక వసతులతో పాటు ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరారు. సోమవారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు వేమగిరి గ్రామ ప్రజలు సుమారు 300 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు హాజరై తమ ప్రాంతానికి కనీస అవసరాలు తీర్చాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్ భాషా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భాషా మాట్లాడుతూ వేమగిరి గ్రామం నూతనంగా ఏర్పడిన గ్రామం కాదని, స్వాతంత్రం రాకముందే రాజులు, జమీందారుల పాలనలోనే ఈ గ్రామం ఉందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు అనేక కుటుంబాలు ఇక్కడే నివసిస్తున్నాయని వీరందరికీ కనీస అవసరాలు అయిన మంచినీళ్లు, రోడ్డు, వైద్య సౌకర్యాలతో పాటు ఏళ్ళ తరబడి గ్రామంలో నివసిస్తున్న నిర్వాసితులకు పట్టాలు ఇచ్చి సంక్షేమ పథకాలలో భాగంగా పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. అలాగే పొలం సాగు చేసుకుంటున్న భూములకు కూడా పట్టాలు ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే నిత్యావసర వస్తువులు తీసుకోవడానికి వేమగిరి గ్రామములోనే రేషన్ కోటాను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. వినతి పత్రం అందించిన వారిలో యువజన నాయకులు వేమగిరి పాస్టర్ కొత్తపల్లి రమేష్ బాబు, తంగెడ సుభాని , షేక్ సద్దాం , లారీ కోటిరెడ్డి , సత్యనారాయణ, రామచంద్ర నాయక్ , గోంగూర సైదా , టమాటా వలి, శశిరేఖమా , కాసిం సైదా , పేరేచర్ల సుభాని , సయ్యద్ చిన్న సైదా వలి , బడ బచ్చే ,వేమగిరి గౌస్, శివా నాయక్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని పాత మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో సోమవారం సొసైటీ చైర్మన్ మేకల మోహనరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను చైర్మన్ మేకల కట్ చేశారు. అనంతరం పలువురు మోహనరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సింహాద్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా మోహనరావు పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మోహనరావు సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, మంచి కీర్తి ప్రతిష్టలు పొంది, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాధాకృష్ణా యోగ సేవ కేంద్రం వ్యవస్థాపకులు పడమట రాధాకృష్ణా యోగి గురూజీ, తాడేపల్లి జనసైతన్య వేదిక అధ్యక్షులు మాచర్ల యేసోబు, ఆర్యవైశ్య ప్రముఖులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తురకపాలెం సొసైటీ చైర్ పర్సన్‌గా శంకర్ బాధ్యతలు




**తురకపాలెం(గుంటూరు) మేజర్ న్యూస్:**
గుంటూరు రూరల్ మండల పరిధి తురకపాలెం పీ.ఏ.సీ.ఎస్ చైర్పర్సన్ గా తోట శంకర్, డైరెక్టర్లుగా గుంటూరు ప్రఖ్యాత్, గుమ్మ శ్రీ సుదీష్ణ దేవిలు సోమవారం ప్రమాణ స్వీకార%శీ% చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు చేతుల మీదగా నియామక పత్రాలను వారు అందుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. రైతులకు సంబంధించిన సాగునీరు, తాగునీరు కాలువల మరమ్మత్తు పనులను నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పూర్తి చేస్తున్నామని చెప్పారు. గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, గిట్టుబాటు ధరలు లేని పొగాకు, ప్రత్తి, వరి పంటలకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకుందని తెలిపారు. సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేసి రైతులకు సరైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, రైతులకు కావాల్సిన డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లు డ్రోన్లు ప్రభుత్వ సబ్సిడీతో అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది రైతు ప్రభుత్వం అని గత వైసీపీ ప్రభుత్వంలో సొసైటీల ద్వారా కోట్లాది రూపాయలు దారి మళ్ళించి నిజమైన రైతులు లోన్లు పొందాలంటే వారికి అడ్డంకులు సృష్టించారని అటువంటి వారిపైన కేసులు నమోదు చేసి వాటిని కూడా రికవరీ చేసి రైతాంగానికి న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు.

కార్యక్రమంలో జీడిసిఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ కొర్ర పాటి నాగేశ్వరరావు, గుంటూరు రూరల్ మండలం అధ్యక్షులు ఇమ్మడి లీల మల్లేశ్వరరావు, జనసేన గుంటూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు గంధం సురేష్, తెలుగు రైతు రాష్ట్రం మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కల్లూరు శ్రీనివాసరావు, పొన్నగంటి శంకర్, పొన్నగంటి శ్రీను, సుహాసిని, గోవిందరాజులు, సూరిశెట్టి హరీష్, సూదా పిచ్చయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులుగా కొనికినేని

▸ కొనికినేనికి శుభాకాంక్షలు తెలిపిన టీడిపి నాయకులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని పాకాలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ సీనియర్ నాయకులు కొనికినేని సత్యన్నారాయణని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగిదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కొనికినేనికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరీముల్లా, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య, కొమేరపూడి పాలకేంద్రం అధ్యక్షులు యర్రా వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు ఆలోకం పూర్ణచంద్రరావు, సయ్యద్ గౌస్, సయ్యద్ సుభాని, బొడంపూడి రాజేశ్వరి తదితరులు వున్నారు.

## సొసైటీ చైర్మన్ పెసళ్ళ వెంకన్న నారాయణకి శుభాకాంక్షలు తెలియజేసిన బాబురావు అడక ఆంజనేయులు





**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి సొసైటీ చైర్మన్‌గా నియమించబడిన..బొల్లాపల్లి మండలం యాదవ్ జాతి ముద్దు బిడ్డ పెసల వెంకట నారాయణ యాదవ్ కి బొల్లాపల్లి మండలం టీడీపీ పార్టీ మరియు యాదవ్ సోదరులు తరుపున హార్దిక శుభాకాంక్షలు అలానే ఈ పదవి రావడానికి సహకరించిన "ప్రభుత్వ చీఫ్ విప్ G v. ఆంజనేయులుకి బొల్లాపల్లి మండలం టీడీపీ పార్టీ మరియు యాదవ్ సోదరుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అందరూ తెలుసుకోవలిసింది ఏమిటీ అంటే బొల్లాపల్లి మండలం లోని ఒక చిన్న గ్రామం మర్రిపాలెం కీ చెందిన పెసల వెంకట నారాయణ ..ఒక సామాన్య టీడీపీ కార్యకర్తగా..గ్రామ పార్టీ ప్రెసిడెంట్‌గా.. యూనిట్ ఇంచార్జిగా.. క్లస్టర్ ఇంచార్జిగా..బొల్లాపల్లి హాస్పిటల్ కమిటీ చైర్మన్ (PA C) మండల పార్టీ అధ్యక్షులుగా నియోజకవర్గం సమన్వయ కమిటీ మెంబెర్ ఇప్పుడు బొల్లాపల్లి సొసైటీ చైర్మన్ గా.. G .V. ఆంజనేయులుకి నమ్మిన బంటులా ఇలా అంచెలు అంచెలుగా ఎలాంటి రిమార్క్స్ లేకుండా.. పెసల అనే పేరు(బ్రాండ్) సంపాదించుకొని.. మనం కష్టపడి పనిచేసుకుంటూ పోతే పదవులు వాటి అంతటా అవే వస్తాయి అని నిరూపించారు. మరియు మిగతా సామాన్య పేద కార్యకర్తల అందరికి ఆదర్శం.

## పురమిత్ర యాప్ ద్వారా సేవలు పొందవచ్చు

**తెనాలి, మేజర్ న్యూస్ :** పుర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పుర మిత్ర యాప్‌ను వినియోగించుకుని సేవలు పొందవచ్చునని మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మీపతి రావు సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ప్రజలు పురమిత్ర యాప్ తమతమ స్మార్ట్ ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకోవాలని కోరారు. ఈ యాప్ ద్వారా 150 రకాల పౌర సేవలు అందుతున్నాయని చెప్పారు. ఈ యాప్ ద్వారా మున్సిపల్ సేవలు, పన్ను చెల్లింపులు, తాగునీరు, శానిటేషన్, లైటింగ్ వంటి సమస్యలు పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సేవలను చేరువ చేసేందుకు ఈ యాప్ ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇంచార్జ్ కమీషనర్ లక్ష్మిపతిరావు తెలిపారు.

## రైతులకు పంటల భీమా ప్రభుత్వమే చెల్లించాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** రైతులు పక్షాన ప్రభుత్వమే భీమా చెల్లించాలని పెద కూరపాడు అభివృద్ధి (పిడిఎఫ్) కన్వీనర్ దర్శి శేషారావు, రైతు సంఘం అధ్యక్ష కార్యద ర్శులు ఎం మస్తానరావు,అలీ కోరారు. సోమవారం పెదకూరపాడు తహసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు. ధనలక్ష్మి మాట్లాడుతూ మిరప, పత్తి, కంది, శనగ, మొక్క జొన్న, పసుపు ఇతర ఆహార పంటలకు కూడా భీమాను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. నష్టపరిహారం లెక్కించేటప్పుడు గ్రామం యూనిట్‌గా తీసుకోవాలని కోరారు. పెదకూర పాడులో గత సంవత్సరం వరకు రెండు వ్యవసాయ సహాయక పోస్టులు,ఉద్యానవన శాఖ సహాయకులు పోస్టు ఉండేది. ప్రస్తుతం మూడు పోస్టులను వ్యవసాయ సహాయకులుగా మార్చారు. దీనివల్ల మిరప,పసుపు ఇతర కూరగాయ పంటలు వేసే రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నది. కావున వెంటనే పెదకూరపాడు లో ఉద్యానవన సహాయకుని పోస్టు కేటాయించి యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు పి శ్రీనివాసరావు,జి శీను, హరిబాబు,సాంబశివరావు పాల్గొన్నారు.

## పసుపు రైతులకు నష్టపరిహారం అందజేసేందుకు చర్యలు : సబ్ కలెక్టర్ సంజన సింహ







**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో పసు పు దగ్ధమైన సంఘటనలో రైతులకు నష్టపరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సబ్ కలెక్టర్ సంజన సింహ సోమవారం తెలిపారు. దుగ్గిరాల మార్కె ట్ యార్డులో రైతులు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఇన్సూరెన్స్ కింద రైతులకు 20.50 కోట్లు వ్యాపారులకు రెండు కోట్లు మంజూరైనట్లుగా తెలిపారు. రైతు లకు నేరుగా ఖాతాలో నగదు జమ చేయుచున్నట్లు తెలిపారు. తెనాలి సబ్ కలెక్టర్ కార్యా లయంలో ఉదయం తొమ్మిది గంటల నుంచి రైతులు తమ ఖాతాలను పరిశీలించుకోవా లని సూచించారు. రైతులు తమ ఖాతాల్లోని తప్పులను సరి చూసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ,జాయింట్ కలెక్టర్ల పర్యవేక్షణలో రైతుల ఖాతాలో నగదు జమ చేయుచు న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి ,ఉన్నతశ్రేణి కార్యదర్శి జే. వి. సుబ్బారావు ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , శ్రీ అనిత, వ్యాపారస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వాన అయినా కొనసాగిన సమ్మె

**– కనీస వేతనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి కనీస వేతనం రూ 26 వేలు అందించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్–ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 9 వ రోజు, పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె 6వ రోజు జోరు వానలో సైతం కొనసాగింది. మున్సి పల్ కార్మికుల సమ్మెలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో నిరసన తెలిపి నినాదాలు చేశారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ ఆప్కాస్ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలకు అధికారం ఇవ్వాలనే ప్రతిపాదనలుఉపసంహరించాలన్నారు. పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వయో పరిమితి 62 ఏళ్లకు పెంచాలని, 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా 5 లక్షల నుంచి 7 లక్షలకు పెంచాలని, మట్టి ఖర్చులకు రూ 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు జీఓ నెం. 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలన్నారు. ఆప్కాస్ సంస్థను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడాన్ని నిలిపివేయాలని కోరారు. తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలప్పుడు కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి హామీలిచ్చిన కూటమి వాటిని విస్మరించిందనిన్నారు. చాలీచాలని వేతనాలతో జీవనం సాగించలేక మైక్రోఫైనాన్స్ సంస్థల వద్ద అధిక వడ్డీల అప్పులు తీసుకుని తీర్చలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమ్మె మరింత ఉధృతం కాక ముందే ప్రభుత్వం స్పందించాలని కోరారు. స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు షేక్ చిన్న, అల్లాబక్షు, సోమశేఖర్, కె.శ్రీను, బాలాజీసింగ్, బి.శ్రీను, కిరణ్కుమార్, మురళి, సామ్రాజ్యం, వెంకట్, వాసు, ఖాదర్, గౌస్, మాలిక్, సురేష్, రంగనాయకులు, కోటేశ్వరావు, షేక్ ఖాన్, పారిశుధ్య కార్మికులు సాల్మన్, వీరకుమార్, మల్లయ్య, యోహాన్, ఏసు, జీవరత్నం, విజయలక్ష్మి, ప్రసాద్, నరసింహారావు, జాన్ పాల్గొన్నారు.

# రైతాంగం బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**– బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం శుభకర్**

**– పెదవడ్లపూడిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా – రైతు మహోత్సవ వేడుక**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రైతాంగం బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం శుభకర్ అన్నారు. మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడిలో సోమవారం రైతు మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శుభకర్ మాట్లాడుతూ కార్యక్రమంలో ఇంత మంది రైతులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రైతాంగం, ప్రజలు బ్యాంకు సేవలను మరింత ఎక్కువగా ఉపయోగించుకోవాలని, తద్వారా రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రగతిలో భాగం కావాలని కోరారు. విజయవాడ జోనల్ మేనేజర్ ఎంవీవీ బంగారురాజు మాట్లాడుతూ నూతక్కి, పెదవడ్లపూడి బ్రాంచ్‌లు ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఖాతాదారులు, లబ్దిదారుల సహకారంతోనే ఇది సాధ్యం అవుతుందన్నారు. బ్యాంక్ లోని వివిధ రకాల పథకాలను అందరూ అంది పుచ్చుకోవాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా 200మంది రైతులకు 5 రకాల కూరగాయాల విత్తనాలు, 11 రకాల ఫల మొక్కలను విజయవాడ జోనల్ కార్యాలయ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ ప్రెసిడెంట్ నగేష్ డివై జోనల్ మేనేజర్ నవదీప్ మోహంతి, నూతక్కి బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, పెదవడ్లపూడి బ్రాంచ్ మేనేజర్ పూజిత, జోనల్ ఆఫీస్ అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అమోఘం

**– డీఎస్పీ మురళీకృష్ణ**

**– ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులకు లలితా సూపర్ స్పెషాలిటీ హెల్త్ కార్డుల పంపిణీ**





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులకు లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు హెల్త్ కార్డులను ఏర్పాటు చేశారు. స్థానిక ఆర్టీసీ డిపో రోడ్డు లో గల రాయల్ బ్యాంకెట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా కార్యదర్శి కే రాంబాబు అధ్యక్షత వహించారు. డి.ఎస్.పి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎండనకా, వాననకా, సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి జర్నలిస్టులు విశేషమైన కృషి చేస్తున్నారని అభినందించారు. నేటి సమాజంలో వైద్యం అత్యంత ఖరీదైనదని, ఈ పరిస్థితుల్లో గుంటూరులో లలిత సూపర్ స్పెషాలిటీ వంటి కార్పొరేట్ వైద్యశాల తరపున 50% రాయితీతో కూడిన హెల్త్ కార్డులను పంపిణీ అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన ఏపీయూడబ్ల్యూజె జిల్లా నాయకులను అభినందిస్తున్నట్లు చెప్పారు.

ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎన్ మీరా మాట్లాడుతూ, లలిత సూపర్ స్పెషాలిటీ వారు ఏపీడబ్ల్యూఏ యూనియన్ జర్నలిస్టులకు అందజేసిన హెల్త్ కార్డులు ఎంతో విలువైనవని అన్నారు. ఏదో ఒక సందర్భంలో ఈ కార్డులు కుటుంబానికి అక్కరకు వస్తాయని తెలిపారు. నిరంతరం ఏపీడబ్ల్యూజే యూనియన్ జర్నలిస్టుల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ, తమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమతో పాటు తమ కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డు సదుపాయాన్ని ఏర్పాటు చేయటం తమ ఆరోగ్యంపై ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు చూపిన శ్రద్ధ మరువలేమని కొనియాడారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వానపల్లి బ్రహ్మానాయుడు మాట్లాడుతూ, జర్నలిస్టుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని ప్రశంసించారు. రాయల్ బ్యాంకెట్ ఫంక్షన్ హాల్ ఎండి నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ, తాను కూడా గతంలో జర్నలిస్టుగా పనిచేశానని జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు. డీఎస్పీ మురళీకృష్ణ, నన్నపనేని నాగేశ్వరరావు లను యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు జొన్న వెంకటేష్, కార్యదర్శి బత్తుల సాంబశివరావు (సాంబ), ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భక్తవత్సలం, ఐజేయూ సభ్యులు మార్కండేయులు, కోశాధికారి ఫణీంద్ర, ఏపీయూడబ్ల్యూజే తెనాలి అధ్యక్షులు చందు సాంబశివరావు, ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు తాడిబోయిన నాగేశ్వరరావు, జొన్న రాజేష్, జిల్లా నాయకులు సింహాద్రి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యం : చీఫ్ విప్ జీవీ

▸ వినుకొండ రైలుపేటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేదలు, అల్పాదాయ వర్గాలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నేషనల్ హెల్త్ మిషన్ అమలు, ప్రజల ఆరోగ్య సంరక్షణలో దేశంలో ఏపీ దక్షిణాదిలోనే మొదటి స్థానంలో నిలవడమే అందుకు నిదర్శనంగా తెలిపారు. నిరంతరం ఆస్పత్రుల అభివృద్ధి, వసతు ల కల్పన, ఔషధాలు అందించడం ద్వారా గణనీయమైన మార్పులు తీసుకుని వస్తున్నామన్నా రు. వినుకొండ పట్టణంలోని 11వ వార్డు రైలుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ గ్రామీణ, ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఎక్కడికక్కడ ఆస్పత్రుల ఏర్పాటు ద్వారా స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, టీకాలు, మాతా-శిశు సంరక్షణ, కుటుంబ నియంత్రణ సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయం అన్నారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నేషనల్ హెల్త్ మిషన్ క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 150 పీహెచ్‌సీలు ప్రారంభించడం రాష్ట్ర ఆరోగ్య రంగం అభివృద్ధికి కీలకమైన దశగా పేర్కొన్నారు. అంతేగాక, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గతంలో 150వ స్థానంలో ఉన్న రాష్ట్రం ఇప్పుడు 9వ స్థానానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. అర్బన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా పట్టణ పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. మంచి వైద్యులు, మెరుగైన ఔషధాలు, ఆధునిక వసతులతో ప్రభుత్వ ఆస్పత్రులు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంలో మందులు, ఇంజెక్షన్లు లేక ప్రజలు ఆస్పత్రికి వెళ్లడానికే భయపడేవారని, ఇప్పుడామాటలే లేదు అన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ప్రతినిత్యం బిల్లులు చెల్లిస్తోందని, ప్రజల ఆరోగ్యభద్రతే తమ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం కూడా అవసరమని, ప్రభుత్వ హాస్పిటళ్ల విస్తరణతో పాటు ఆరోగ్య అవగాహన పెంపుపై కూడా దృష్టి పెడుతున్నామని తెలిపారు. 2027 నాటికి రాష్ట్ర సగటు ఆయుర్దాయం 86 ఏళ్లకు పెంచాలన్నదే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, వైద్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వద్దు... మంచి అలవాట్లే ముద్దు

**– తాడేపల్లి పట్టణ సీఐ వీరేంద్రబాబు**






**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నేటి యువత ముఖ్యంగా విద్యార్థులు స్వీయ నియంత్రణతో మెలుగుతూ, ఏది మంచి ఏది చెడు తెలుసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ వీరేంద్ర బాబు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సోమవారం మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ పరిధి ప్రాతూరులో గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ... డ్రగ్స్ గంజాయి, మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. చెడు అలవాట్లు కు విద్యార్థులు దూరంగా ఉన్నట్లయితే సమాజంలో గౌరవం దక్కుతుందని, ఏదో ఒక లక్ష్యం నిర్ణయించుకొని దానిని సాధించడానికి ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. దేశాన్ని మాదక ద్రవ్య రహిత దేశంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతుందని, మారక ద్రవ్యాల గురించి తెలిస్తే 1908 కు ఫోన్ చేయాలని అన్నారు. తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారుతుం దని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రతాప్ కుమార్, ఖాజావలి, కూటమి నాయకులు అరవపల్లి శ్రీనివాస్, పాటిబండ్ల నరసింహారావు, సంకూరి బ్రిడ్జి రాజు, పాటిబండ్ల వంశీ, గురపు రమేష్. పాటిబండ్ల రాము, ఆలపాటి సాంబశివరావు, ప్రాతురు బాబురావు, ప్రాతురు విద్య సాగర్, సంకూరి నాని, ప్రాతురు జోషి, ప్రాతురు కోటేశ్వరరావు, సంకూరి దిబయ్య, ప్రాతురు శ్యామ్, చొక్కా మధు, చొక్కా మధు, చొక్కా సునీల్, బండ్ల శేఖర్, బండ్ల రాజీవ్, కలిపాక శివకుమార్, బొక్కా కోటి, ప్రాతురు సురేష్, కలి పాక నాని, సతీష్, నరేంద్ర, ఆనంద్, దిలీప్, చొక్కా గోవర్ధన్, కోపూరి రామారావు, ప్రాతూ రు సుధారాణి, హేమలత, స్కూల్ పిల్లలు, చొక్కా మోహన్ రావు, బట్టు మోహనరావు, ప్రాతూరు చిట్టి, ప్రాతూరు మరియమ్మ, ప్రాతూరు మల్లేశ్వరి, గుడ్ న్యూస్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్స్, స్వచ్ఛాలయం స్టాఫ్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ, తరలింపు పై నిర్లక్ష్యం తగదు- మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి



**తెనాలి, మేజర్ న్యూస్:** ఇంటింటి నుండి చెత్తను సేకరించడం, దాని తరలించే విషయంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ ఇంచార్జ్ కకమీషనర్ వల్లూరు మహాలక్ష్మి పతి రావు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నగర దీపికలు, ట్రాక్టర్ డ్రైవర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి మొవ్వ ఏసుబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. గృహాలనుండి అప్పుడు చెత్త సేకరణ టాక్టర్లు కాంట్రాక్టర్ ద్వారా చెత్త తరలింపు ఇది అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పట్టణంలో మూడు బుట్టల విధానాన్ని ఎంతమంది అవలంబిస్తున్నది వార్డుల వారీగా నగర దీపికలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై ఉన్న ఇబ్బందుల గురించి నగరదీపికల తో చర్చించారు. చెత్తను ట్రాక్టర్లు కాంట్రాక్టర్ల ద్వారా రోజుకు యూనిట్ ట్రిప్పులు వేస్తున్నది చెత్త తరలింపు లో ఉన్న సమస్యల గురించి డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఇంచార్జ్ కమీషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు, అందుకోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్యశాఖ అధికారి మోవ్వా ఏసుబాబు మాట్లాడుతూ చెత్తను తరలించే ట్రాక్టర్లు కాంట్రాక్టర్ల డ్రైవర్లు ట్రిప్పులు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. పట్టణంలో చెత్త విరివిగా వస్తున్నందున డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాహనాలు నడిపే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నగర దీపికలు చెత్త సేకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని మూడు బుట్టల విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చెత్తను వేరు చేయకుండా ఇచ్చే గృహాలను గుర్తించి వారికి చెత్త విభజన ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. అవసరమైతే చెత్త తరలింపుకు ట్రాక్టర్ల ట్రిప్పులు పెంచాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. డ్రైవర్ల కొరత ఉన్నట్లు గుర్తించామని దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు టీవీఎస్ ప్రసాద్ డి. శ్రీనివాసరావు గుమ్మడి ప్రసాద్ , శ్రీనివాసరావు, అనుపమ, లక్ష్మీనారాయణ పలువురు డ్రైవర్లు నగర దీపికలు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి రైతు సేవ కేంద్రంలో కేజీ ఐదు రూపాయల సబ్సిడీతో వరి విత్తనాల పంపిణీ



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో సబ్సిడీ వరి విత్తనములు ఒక కేజీ పూర్తి ధర 43 రూపాయలు, ఒక కేజీకి రాయితీ 5 రూపాయలు, ఒక కేజీకి రైతు చెల్లించవలసిన ధర 38 రూపాయలు. కె ఎన్ ఎం -1638, బిపిటి- 5204, వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. వరి విత్తనాలు కావలసిన రైతులు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్లు తీసుకువెళ్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే. దిలీప్ కుమార్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉల్లిగడ్డల ప్రియదర్శిని, కుంటి గౌర్ల సునీల కుమారి, గ్రామ నాయకులు బత్తుల జానకి రామయ్య కరాలపాటి వలి బత్తుల చిన్న అప్పారావు, డాక్టర్ బుడే మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని 75 తాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సోమవారం పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న మౌళిక వసతుల గురించి తెలుసుకుని తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట పరస, 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, ఎస్సీ నాయకులు జంగాల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే జీపీఆర్ఎస్ లక్ష్యం

**– గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదులు - పరిష్కారాల వ్యవస్థ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ సతీష్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను చట్టపరమైన పరిధిలో త్వరితగతిన పరిష్కరించడమే పీజీ ఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు వంటి బలహీన వర్గాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వారికి న్యాయం చేకూర్చాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) సుప్రజ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి స్వయంగా ఫిర్యాదుదారుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు కె. సుప్రజ (క్రైమ్స్), ఏటీవీ రవి కుమార్ (లా & ఆర్డర్), హనుమంతు (ఏఆర్), మహిళా స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీఐ బిలాలుద్దీన్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





## కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్:** సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ తో కలసి కారుణ్య నియమకాలకు సంబంధించి కే. దినేష్ , సాయి క్రిష్ణ ( ఇద్దరికి) రెవెన్యూ శాఖలో జూనియర్ ఆఫీసు అసిస్టెంట్లుగా నియామక ఉత్తర్వులను అందించారు. నిబంధనల మేరకు వారికి కేటాయించిన శాఖలో డ్యూటీకి రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు. కారుణ్య నియామకం పొందిన అభ్యర్థులు ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.స్ ఖాజావలి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, జెడ్పీ సిఇఓ జ్యోతి బసు , సిపిఓ శేషశ్రీ , జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు, జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల శాఖ జయలక్ష్మీ , కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


## వ్యవసాయ శాఖ పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ , వ్యవసాయ శాఖ వారు జీవన ఎరువులు వాడకం, నిరంతరం ఆదాయం ఇచ్చే పంటల విధానం , వరి ఏ గ్రేడ్ నమూనా లపై రూపొందించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.స్ ఖాజావలి , జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సమగ్ర భూసార సంరక్షణ పద్ధతి ఎంతో ముఖ్యమైనదని , దీనిలో సేంద్రియ ఎరువుల వాడకంతో పాటు జీవన ఎరువులు (బయో ఫెర్టిలైజర్స్) వాడకం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నన్నారు. జీవన ఎరువులు భూమిలో వేసినప్పుడు వాటిలో ఉన్న సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి మొక్కలు చురుగుగా పెరగటానికి వివిధ పోషకాలతో పాటు అవసరమైన హార్మోన్లను . విటమిన్లను అందిస్తాయన్నారు. వీటి వాడకం ద్వారా రసాయన ఎరువులు మోతాదు తగ్గించడమే కాకుండా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు మాట్లాడుతూ పొడి రూపంలో లభ్యమవుతున్న జీవన ఎరువుల కన్నా ద్రవ రూపంలో జీవన ఎరువులు (బయో ఫెర్టిలైజర్స్) ఎక్కువ కాలం నిలవ వుండి మెరుగ్గా పనిచేస్తాయన్నారు. జీవన ఎరువులు లాంఫారం లోని ఏరువాక కేంద్రం నందు మరియు జీవన ఎరువుల పరిశోధనా కేంద్రం అమరావతి నందు లభ్యమవుతాయని జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓజ్యోతిబాసు, ప్రాజెక్టు డైరెక్టర్లు హౌసింగ్ , డిఆర్డిఏ ప్రసాద్, విజయలక్ష్మి, సిపిఓ శేషశ్రీ, డిఇఓ రేణుకా, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, ఉద్యానవన శాఖ అధికారి రవీంద్ర బాబు, డిఎఫ్ఓ హిమ శైలజ, డిఎంఅండ్ హెచ్.ఓ., డా.విజయలక్ష్మి, ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి.పవన్ కుమార్, వ్యయసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పునర్విభజనలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల ఏర్పడే అవకాశం..!

- పల్నాడు జిల్లాలో పునర్విభజన కసరత్తు
- జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు
- వేగంగా పనులు చేపట్టిన సర్కార్
- సాధ్యాసాధ్యాలు.. పరిశీలన




**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య:** ఏపీ లో జిల్లాల పునర్విభజనకు సంబంధించి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మంత్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు . ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రెండు నుంచి మూడు కొత్త నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పల్నాడు జిల్లా 2022 ఏప్రిల్ 4న గుంటూరు జిల్లా నుంచి విభజించబడి ఏర్పాటైంది. ఈ జిల్లాలో ప్రస్తుతం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అవి పెదకూరపాడు,గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, సత్తెనపల్లి, వినుకొండ. ఈ ఏడు నియోజకవర్గాలు నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయి. పల్నాడు జిల్లా గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి అనే మూడు రెవెన్యూ డివిజన్లలో 28 మండలాలను కలిగి ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, జిల్లా జనాభా 20,41,723, ఇందులో 22.46శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. 2011 తర్వాత ప్రస్తుతం అంచనా ప్రకారం 10 శాతం జనాభా పెరిగే అవకాశం ఉంది. జిల్లా వైశాల్యం 7,301.23 చ.కి.మీ గా ఉంది.

### సాధ్యాసాధ్యాలు

జిల్లాల పునర్విభజన ద్వారా పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంచడం ద్వారా స్థానిక సమస్యలకు త్వరితగతిన పరిష్కారం, ప్రాతినిధ్యం మెరుగుపడుతుందని భావిస్తోంది. పల్నాడు జిల్లాలో నియోజకవర్గాల సంఖ్య పెంచేందుకు సాధ్యాసాధ్యాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో సగటు జనాభా దాదాపు 2.5 నుంచి 3 లక్షల మధ్య ఉండాలని డీలిమిటేషన్ కమిషన్ సూచిస్తుంది. పల్నాడు జిల్లా జనాభా 20.41 లక్షలు కాగా, ప్రస్తుతం ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఇది నియోజకవర్గానికి సగటున 2.91 లక్షల జనాభాను సూచిస్తుంది. జనాభా, భౌగోళిక వైశాల్యం, పరిపాలనా సౌలభ్యం ఆధారంగా, రెండు నుంచి మూడు కొత్త నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

### కొత్త నియోజకవర్గాలు ఎక్కడ అంటే

పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాలు జనాభా, భౌగోళిక విస్తీర్ణం, సామాజిక-ఆర్థిక అవసరాల ఆధారంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయి. గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ళ మండలం జనాభా పరంగా పెద్దది. ఈ మండలంలో పిడుగురాళ్ళ నగర పంచాయతీ, దాచేపల్లి, మాచవరం వంటి మండలాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో జనాభా సాంద్రత, వాణిజ్య కార్యకలాపాలు ఎక్కువగా ఉండటం వల్ల, పిడుగురాళ్ళ కేంద్రంగా ఒక కొత్త నియోజకవర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

నరసరావుపేట నియోజకవర్గంలో రొంపిచర్ల మండలం, నరసరావుపేట మున్సిపాలిటీ ఉన్నాయి. నరసరావుపేట జిల్లా పరిపాలనా కేంద్రంగా ఉండటం, జనాభా సాంద్రత ఎక్కువగా ఉండటం వల్ల, రొంపిచర్లను కేంద్రంగా ఒక కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది.

వినుకొండ నియోజకవర్గంలో నూజెండ్ల, బొల్లాపల్లి, సావల్యాపురం మండలాలు ఉన్నాయి. ఈ మండలాలు గణనీయమైన జనాభాను కలిగి ఉన్నాయి. వినుకొండ మున్సిపాలిటీతో పాటు ఈ మండలాలను కలిపి కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేయవచ్చు.పునర్విభజన ఫలితంగా నియోజకవర్గాల సంఖ్యపై అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, పల్నాడు జిల్లాలో రెండు నుంచి మూడు కొత్త నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఇది జరిగితే, మొత్తం నియోజకవర్గాల సంఖ్య 9 నుంచి 10కి చేరవచ్చు. ఇది జనాభా సాంద్రత, భౌగోళిక వైశాల్యం, స్థానిక అవసరాలపై ఆధారపడి ఉంటుంది.

### చంద్రబాబు సమీక్ష

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల పునర్విభజనపై మంత్రులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు నివేదిక సిద్ధం చేయాలని, కూటమి నేతలు, స్థానిక సంఘాలను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు, పోలవరం ముంపు మండలాల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది.

### సవాళ్లు

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన సులభమైన పని కాదు. 2008 డీలిమిటేషన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు కేంద్ర ఎన్నికల సంఘం, డీలిమిటేషన్ కమిషన్ అనుమతి అవసరం. జనాభా, భౌగోళిక సమతుల్యత, సామాజిక న్యాయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. స్థానిక నాయకులు, ప్రజల అభిప్రాయాలను సేకరించడం, వనరుల పంపిణీ వంటి సవాళ్లు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, పిడుగురాళ్ళ, రొంపిచర్ల, నూజెండ్ల వంటి ప్రాంతాల్లో కొత్త నియోజకవర్గాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. దీని ద్వారా నియోజకవర్గాల సంఖ్య 9నుంచి 10కి పెరగవచ్చు. ఈ పునర్విభజన పరిపాలనా సౌలభ్యాన్ని, స్థానిక ప్రాతినిధ్యాన్ని మెరుగుపరుస్తుందని మేధావులు భావిస్తున్నారు. అయితే ఈ ప్రక్రియలో స్థానిక అభిప్రాయాలు, గణాంకాలు, కేంద్ర అనుమతులు కీలకం కానున్నాయి. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ హామీలను వేగవంతంగా అమలు చేసేందుకు కట్టుబడి ఉందని తెలుస్తుంది.

# విజ్ఞాన్స్ వర్సిటీలో ప్రారంభమైన "ఇన్నోవేషన్ - ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" ఎఫ్‌డీపీ

**చేబ్రోలు, మేజర్ న్యూస్:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ - విజ్ఞాన్ టీబీఐ ఆధ్వర్యంలో ఏఐసీటీఈ మరియు మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఇన్నోవేషన్ సెల్‌ల ఆర్థిక సౌజన్యంతో 5 రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆన్ "ఇన్నోవేషన్ - ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్"ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 60కి పైగా ఉన్నత విద్యాసంస్థల అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. వీరు విభిన్న అకాడమిక్ శాఖల నుంచి రావడం విశేషం. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అస్పైర్ టీబీఐ సీఈవో డాక్టర్ బీఎస్.రామక్రిష్ణ మాట్లాడుతూ ఇంటర్‌డిసిప్లినరీ లెర్నింగ్ ప్రాముఖ్యతను వివరించారు. "క్రియేటివిటీ అండ్ ఐడియా జనరేషన్" గురించి వివరించారు. మానసిక అడ్డంకులను ఎలా అధిగమించాలో, కొత్త ఆలోచనలను ఎలా కల్పించాలో అధ్యాపకులకు వివరించారు. సృజనాత్మకత ఒక స్వభావ లక్షణం కాదు - అది అభ్యాసం ద్వారా అభివృద్ధి చేసుకునే నైపుణ్యమని తెలియజేసారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన అశోక ఫెలో మరియు ఇన్నోవేషన్ కోచ్ డాక్టర్ రవి చంద్ర రాజు మాట్లాడుతూ సమస్యలపై విద్యార్థుల్లో దృష్టికోణాన్ని పెంపొందించేలా అధ్యాపకులు మారాలని సూచించారు. "విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలను పెంపొందించడం" గురించి వివరించారు. విద్యార్థుల్లో జిజ్ఞాస, సృజనాత్మకత మరియు రిస్క్ టేకింగ్ లక్షణాలను ఎలా ప్రేరేపించాలో వివరించారు. విద్యార్థులు వాస్తవ జీవిత సమస్యలను గుర్తించడంలో అధ్యాపకులు మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో చివరగా నిర్వహించిన 'ఇన్నోవేటివ్ వర్క్‌షాప్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇందులో భాగంగా సృజనాత్మక సాధనాలతో, లాటరల్ థింకింగ్ ప్రక్రియలతో పాల్గొన్నవారు సమస్యలకు వినూత్న పరిష్కారాలు



రూపొందించారు. ఇది స్టార్టప్ పర్యావరణంలో ఎదురయ్యే ఒత్తిడి, సమయ పరిమితులను అనుకరించేలా రూపొందించబడింది. కార్యక్రమానికి హాజరైన ఫ్యాకల్టీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సంప్రదాయ శిక్షణలకంటే చాలా భిన్నంగా, ఎంతో ప్రామాణికంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఐపీఆర్, డిజైన్ థింకింగ్, ఇంక్యూబేషన్ స్ట్రాటజీలు వంటి అంశాలపై వచ్చే సెషన్లతో ఈ ఎఫ్‌డీపీ విద్యాసంస్థల్లో ఆవిష్కరణను వేగవంతం చేయడానికి అధ్యాపకులను సిద్ధం చేస్తుందని, తద్వారా వారు భవిష్యత్ మార్పు దృక్పథంతో ఉన్న యువతలో స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.